ఖైరతాబాద్ గణేషుడి వద్ద రద్దీ

- దర్శన క్యూలైన్లలో తోపులాట.. స్పృహతప్పిన 12 మంది
- మహిళలు, వృద్ధులకు ఇబ్బందులు.. ప్రత్యేక దర్శనాలు బంద్

ఖైరతాబాద్, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): నిమజ్జనోత్సవం దగ్గర పడుతుండడంతో ఖైరతాబాద్ గణేశుడిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తున్నారు. బుధవారం ఎక్కడ చూసినా గణపతి వద్దకు వచ్చే భక్తులే కనిపించారు. ఎంఎంటీఎస్, మెట్రో రైళ్లు వచ్చినపుడు అందులోంచి వందల మంది దిగి గణపతి వద్దకు వస్తుండడం కనిపించింది. వినాయకుడి దర్శనం కోసం ఏర్పాటు చేసిన క్యూలైన్లు భక్తులతో కిక్కిరిసిపోయాయి. క్యూలైన్లలో రద్దీ విపరీతంగా ఉండడంతో తోపులాట జరిగింది. దర్శనానికి వీఐపీలు వచ్చిన సమయాల్లో క్యూలైన్లలో వస్తున్న భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రద్దీతో పాటు ఎండ ఎక్కువగా ఉండడంతో బుధవారం దాదాపు 12 మంది సొమ్మసిల్లి పడిపోయారు. పిల్లలు, మహిళలు, వృద్ధులు ఇబ్బందులు పడ్డారు. దీంతో పోలీసులు ప్రత్యేక దర్శనాలను నిలిపివేశారు.

రేపు రేషన్ దుకాణాలు బంద్

- తెలంగాణ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం పిలుపు

పంజాగుట్ట, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఈ నెల 5న రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ దుకాణాల బంద్‌కు పిలుపునిచ్చింది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, సమస్యలను పరిష్కరించాలని డీలర్లు డిమాండ్ చేశారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల రమేశ్ బాబు మాట్లాడుతూ.. కాంగ్రెస్ తమకు నెలకు రూ.5వేల కనీస గౌరవ వేతనం ఇస్తామని, కమీషన్ పెంచుతామని హామీ ఇచ్చిందని, ప్రభుత్వం ఏర్పడి 21 నెలలు గడిచినా తమను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు పంపిణీ చేసిన కేంద్ర ప్రభుత్వ బియ్యం కమీషన్ బకాయిలతో పాటు పదేళ్లుగా పేరుకుపోయిన పాత బకాయిలను కూడా వెంటనే చెల్లించాలని కోరారు. రేషన్ డీలర్ల కుటుంబాలకు హెల్త్ కార్డులు, దుకాణాల అద్దె, బియ్యం దిగుమతి చార్జీలనూ ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు.

రుషికొండ ప్యాలెస్‌ను పిచ్చాసుపత్రిగా మారిస్తే మంచిది

- గోవా గవర్నర్ పూసపాటి అశోక్‌గజపతిరాజు

విశాఖపట్నం, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): 'నగరంలోని రుషికొండపై రూ.వందల కోట్ల ఖర్చుతో నిర్మించిన భవనం వల్ల ఆదాయమేమీ రాదు. దానిని పిచ్చాసుపత్రి చేస్తే మంచిది' అని గోవా గవర్నర్ పూసపాటి అశోక్‌గజపతిరాజు అన్నారు. ఏపీలోని విశాఖలో సీతమ్మధార కల్యాణ మండపంలో బుధవారం క్షత్రియ సంక్షేమ సమితి సభ్యులు ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా అశోక్‌గజపతిరాజు మాట్లాడారు. 'రుషికొండ ప్యాలెస్‌ను ఏమి చేస్తే బాగుంటుంది? అని ప్రభుత్వం ప్రజాభిప్రాయం అడుగుతోంది కాబట్టి నేను ఉచిత సలహా ఇస్తున్నా. అక్కడ ఎవరిని బస చేయమన్నా నిద్ర కూడా పట్టదు. అందుకే పిచ్చి ఆస్పత్రిగా మార్చాలి. అన్ని రూ.కోట్లు పెట్టి నిర్మించిన భవనం పెచ్చులు ఊడిపోతున్నాయని తెలిసి బాధ కలిగింది. ఆ రూ.600 కోట్లు ఖర్చు చేస్తే ఉత్తరాంధ్రాకు అవసరమైన సుజల స్రవంతి ప్రాజెక్టు పూర్తయ్యేది. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన సైకో ముఖ్యమంత్రికి తప్పకుండా సముద్రపు గాలి తగులుతుంది' అని అన్నారు.

'నిన్ను.. నీ కుటుంబాన్ని చంపేస్తాం'

- త్రిపుర ఎమ్మెల్యేకు తెలంగాణ గవర్నర్ కుమారుడి బెదిరింపులు

అగర్తల, సెప్టెంబరు 3: తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కుమారుడు ప్రతీక్ దేవ్ వర్మ తనని, తన కుటుంబసభ్యులను చంపేస్తానని బెదిరించాడని ఆరోపిస్తూ త్రిపురకు చెందిన ఓ ఎమ్మెల్యే పోలీసులను ఆశ్రయించారు. త్రిపుర మోథ పార్టీ ఎమ్మెల్యే ఫిలిప్ కుమార్ రియాంగ్ ఈ ఫిర్యాదు చేశారు. రియాంగ్ ఫిర్యాదు ప్రకారం.. ఎమ్మెల్యే ఫిలిప్ కుమార్ రియాంగ్ తన కుటుంబసభ్యులతో ఓ చర్చిలో ఉండగా ప్రతీక్ వర్మ సహా నలుగురు యువకులు అందులో జొక్యం చేసుకున్నారు. అక్కడి నుంచి వెళ్లిపోవాలని రియాంగ్ కోరగా దూషణలకు దిగి, బెదిరింపులకు పాల్పడ్డారు. రియాంగ్ గొంతు కోసి చంపేస్తామని, 400-500 మంది బీజేపీ కార్యకర్తలను తీసుకొచ్చి రియాంగ్; అతని కుటుంబసభ్యులను చంపేస్తామని బెదిరించారు. దీంతో రియాంగ్ పోలీసులకు ఫిర్యాదు చేయగా... ప్రతీక్, ఇతర నిందితులు మంగళవారం రాత్రి పోలీసులకు లొంగిపోయారు. ఆ వెంటనే వారికి బెయిల్ మంజూరైంది.

GST: 36AAACT4053B3ZR

भा.क.नि.
C.C.I.

भारतीय कपास निगम लिमिटेड
एक मिनी रत्न कंपनी (भारत सरकार का उपक्रम – वस्त्र मंत्रालय के अंतर्गत)
THE COTTON CORPORATION OF INDIA LIMITED
A Mini Ratna Company (Government of India Undertaking - Ministry of Textiles)
शाखा कार्यालय: मंगलमूर्ति टावर, पहली मंजिल, सिनेमा रोड, आदिलाबाद - 504 001, तेलंगाना
Branch Office, Mangalmurthy Tower, 1st Floor, Cinema Road,
Adilabad – 504 001, Telangana.
Ph: 08732-226538/226708, E-mail: adilabad@cotcorp.com

No.: CCI/ADB/Mktg. (Transportation)/2025-26/ Date: 02nd September 2025

पूर्ण बंधित रुई गांठों के परिवहन कार्य हेतु निविदा सूचना

भारतीय कपास निगम लिमिटेड, शाखा कार्यालय आदिलाबाद कपास वर्ष 2025-26 के लिए निगम के प्रस्तावित केन्द्रों के अन्तर्गत स्थित जिन्निंग एवं प्रेसिंग फेक्ट्रीयों से विभिन्न गोदामों तक पूर्ण बंधित रुई गांठों के परिवहन कार्य हेतू प्रतिष्ठित ट्रांसपोर्टर्स की नियुक्ति हेतू मुहरबंद निविदा आमंत्रित करता है। निविदा फॉर्म एवं नियम व शर्तें निगम की वेबसाइट www.cotcorp.org.in और www.eprocure.gov.in से डाउनलोड कर प्राप्त की जा सकती है। निविदा प्रस्तुत करने की अंतिम तिथि दि. 23.09.2025 सुबह 11:30 बजे तक है।

TENDER NOTICE FOR TRANSPORTATION OF F.P.COTTON BALES

The Cotton Corporation of India Ltd., Adilabad invites Sealed Tenders from reputed transporters for transportation of F.P. Cotton Bales from Ginning & Pressing Factories located at various centres under B.O. Adilabad jurisdiction for Cotton Season 2025-26. The detailed terms & conditions along with Tender form can be downloaded from CCI's website www.cotcorp.org.in and/or Govt. tender portal www.eprocure.gov.in. The last date for submission of tender is 23.09.2025 up to 11:30 am.

Sd/-
Branch Head

GST: 36AAACT4053B3ZR

भा.क.नि.
C.C.I.

भारतीय कपास निगम लिमिटेड
एक मिनी रत्न कंपनी (भारत सरकार का उपक्रम – वस्त्र मंत्रालय के अंतर्गत)
THE COTTON CORPORATION OF INDIA LIMITED
A Mini Ratna Company (Government of India Undertaking - Ministry of Textiles)
शाखा कार्यालय: मंगलमूर्ति टावर, पहली मंजिल, सिनेमा रोड, आदिलाबाद - 504 001, तेलंगाना
Branch Office, Mangalmurthy Tower, 1st Floor, Cinema Road,
Adilabad – 504 001, Telangana.
Ph: 08732-226538/226708, E-mail: adilabad@cotcorp.com

संख्या.:भाकनि/आदि/विप./जॉब वर्क(गोदाम)/2025-26/ दिनांक 03.09.2025

गोदामों में जॉब वर्क हेतु निविदा सूचना

भारतीय कपास निगम लिमिटेड शाखा ,कार्यालय आदिलाबाद (तेलंगाना)कपास वर्ष 2025-26 के लिए प्रतिष्ठित जॉब वर्क ठेकेदारों से पूर्ण बंधित रुई की गांठों को गोदाम में ढुलाई, डी-स्टैकिंग, वजन, नमूना काटने से संबंधित विभिन्न कार्यों को करने हेतु और मिसिलिनियस आइटम्स जैसे की विभिन्न गोदामों में तिरपाल ,ग्रे कपड़ा ,जूट सुतली और लिंट बौरास के कार्य की हैंडलिंग करने हेतू शाखा कार्यालय – आदिलाबाद के अन्तर्गत विभिन्न गोदामों के लिए मुहर बंद निविदा आमंत्रित करता है।

निविदा प्रपत्र के साथ विस्तृत नियम और शर्तें निगम की वेबसाइट www.cotcorp.org.in और सरकारी निविदा पोर्टल www.eprocure.gov.in से भी डाउनलोड की जा सकती है | निविदा जमा करने की अंतिम तिथि 24.09.2025 प्रातः 11:30 बजे तक है

TENDER NOTICE FOR JOB WORK AT GODOWNS

The Cotton Corporation of India Ltd., Adilabad (TS) invites Sealed Tenders from reputed Job Work Contractors for the Cotton Season 2025-26 in respect of Carrying, De-stacking, Weighment, Sample Cutting etc. of F.P. Cotton Bales and also handling the miscellaneous items like; Trapaulins, Grey Cloth, Jute Twine and Lint boundaries in various godowns under Branch Office Adilabad jurisdiction.

The tender form along with detailed terms & conditions can be downloaded from CCI's website www.cotcorp.org.in & also from Govt. tender portal www.eprocure.gov.in. The last date for submission of tender is 24.09.2025 up to 11:30am.

Sd/-
Branch Head

భర్త, కుమార్తె దారుణ హత్య

ప్రియుడితో కలిసి మహిళ ఘాతుకం.. 2 నెలల క్రితం భర్తను చంపి అనారోగ్యంతో మృతిగా ప్రచారం

- ఈ నెల 2న కుమార్తె హత్య
- కనిపించడం లేదని పోలీసులకు ఫిర్యాదు
- వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నారనే దారుణాలు
- భూపాలపల్లి జిల్లాలో వెలుగులోకి ఘటనలు

నిందితుల అరెస్టు చూపుతున్న భూపాలపల్లి ఎస్పీ కిరణ్

కృష్ణకాలనీ, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి) : తన వివాహేతర సంబంధానికి అడ్డొస్తోందని ప్రియుడితో కలిసి కన్న కూతురినే గొంతు నులిమి హత్య చేసింది ఓ మహిళ. రెండు నెలల క్రితం భర్తను కూడా ఇదే తరహాలో హత్య చేసి, అనారోగ్యం కారణంగానే అతడు మృతి చెందాడని నమ్మించింది. ఈ ఘటనలు భూపాలపల్లి జిల్లాలో ఒకేసారి వెలుగులోకి వచ్చాయి. ఆగస్టు 28న భూపాలపల్లి జిల్లాలో లభ్యమైన యువతి మృతదేహం విషయంలో పోలీసులు జరిపిన విచారణలో ఈ విస్తుపోయే విషయాలు వెల్లడయ్యాయి. భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే బుధవారం విలేకరులకు వివరాలు వెల్లడించారు. చిట్యాల మండలం ఒడితల గ్రామానికి చెందిన కప్పల కుమారస్వామి మొదటి భార్య మృతి చెందగా 24ఏళ్ల క్రితం మల్హర్ మండలంలోని తాడిచర్ల గ్రామానికి చెందిన కవితను రెండో వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు ఆడ పిల్లలు. చిన్న కుమార్తె హన్సిక పెళ్లి చేసుకొని ఇంట్లోంచి వెళ్లిపోగా పెద్ద కుమార్తె వర్షిణితో కుమారస్వామి, కవిత వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నారు. ఐదేళ్ల క్రితం కుమారస్వామి పక్షవాతం బారిన పడి మంచానికి పరిమితమయ్యాడు. ఈ క్రమంలో కవితకు అదే గ్రామానికి చెందిన అవివాహితుడైన జంజర్ల రాజ్ కుమార్‌తో పరిచయం ఏర్పడింది. ఇద్దరు తరచూ కలుసుకోవడాన్ని గమనించిన భర్త కుమారస్వామి భార్యను నిలదీశాడు. దీంతో కవిత అతడిని అంతమొందించేందుకు ప్రియుడు రాజ్‌కుమార్‌తో కలిసి ప్లాన్ వేసింది. జూన్ 25న కుమార్తె ఇంట్లో లేని సమయంలో కుమారస్వామిని కవిత కాళ్లు పట్టుకోగా రాజ్‌కుమార్ గొంతు నులిమాడు. దీన్ని కవిత సాధారణ మృతిగా చిత్రీకరించింది. అయితే తల్లి కవిత ప్రవర్తనను గమనిస్తూ వస్తున్న వర్షిణికి ఆమెపై అనుమానం వచ్చింది. తండ్రి అనారోగ్యంతో ఉన్నా ఆకస్మికంగా ఎలా మృతి చెందాడని కొన్ని రోజుల తర్వాత ప్రశ్నించింది. రాజ్‌కుమార్ ఇంటికి వస్తుండటంపైనా తల్లిని నిలదీసింది. దీంతో కవిత ఆమెను కూడా కడతేర్చాలని ప్రియుడితో కలిసి పథకం రచించింది. ఆగస్టు 2న అర్ధరాత్రి గాఢ నిద్రలో ఉన్న వర్షిణిని ఇద్దరు గొంతు నులిమి హత్య చేశారు. మృతదేహాన్ని గోనె సంచిలో వేసి ఒడితల గ్రామ శివారులో ప్రభుత్వ ఆస్పత్రి వెనుక చెట్ల పొదల్లో పడేశారు. ఆ తర్వాత తన కుమార్తె కనిపించడం లేదని కవిత చిట్యాల పోలీసులకు ఫిర్యాదు చేసింది. అనంతరం ఆగస్టు 25న రాజ్‌కుమార్ తిరిగి శవాన్ని సంచిలో వేసుకొని బైక్‌పై తీసుకెళ్లి కాటారం జాతీయ రహదారి సమీపంలో పడేశాడు. శవంపై పసుపు, కుంకుమ చల్లి చుట్టూ ఇనుప మేకులు కొట్టాడు. క్షుద్ర పూజలు చేసి ఎవరో నరబలి ఇచ్చారని చిత్రీకరించే యత్నం చేశాడు. పోలీసులు శవం దగ్గర ఆధార్‌కార్డు ఆధారంగా తల్లి కవితకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. అక్కడికి చేరుకున్న ఆమె తన బిడ్డను ఎవరో చంపేశారంటూ గుండెలు బాదుకుంటూ పోలీసులను పక్కదోవ పట్టించింది. పోలీసులు వివిధ కోణాల్లో విచారణ చేపట్టగా తల్లే కూతురిని ప్రియుడితో కలిసి హత్య చేసిందని తేలింది. కవిత, రాజ్‌కుమార్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా.. రెండు హత్యలు తామే చేసినట్టు వారు అంగీకరించారు.

మొబైల్ గ్యాలరీలో ఆధార్, పాన్ ఫొటోలు ఉంచొద్దు

- పాస్‌వర్డ్‌లు బలంగా ఉండాలి
- ఫిక్కీ 'హ్యాక్ ప్రూఫ్'సదస్సులో సైబర్ సెక్యూరిటీ నిపుణులు రక్షిత్ టాండన్

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): మొబైల్ ఫోన్ గ్యాలరీల్లో ఆధార్, పాన్ కార్డుల ఫొటోలను ఉంచుకోవద్దని ప్రముఖ సైబర్ సెక్యూరిటీ నిపుణుడు రక్షిత్ టాండన్ సూచించారు. వ్యక్తిగత సమాచారానికి సంబంధించిన ముఖ్యమైన ఫొటోలు, సమాచారాన్ని డిజిలాకర్లలో భద్రపరుచుకోవాలని చెప్పారు. ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్ (ఎఫ్‌ఎల్‌ఓ) ఆధ్వర్యంలో బుధవారం జరిగిన "హ్యాక్ ప్రూఫ్" సదస్సులో రక్షిత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రక్షిత్ మాట్లాడుతూ కొన్ని యాప్‌లను ఇన్‌స్టాల్ చేసుకునేటప్పుడు మొబైల్ గ్యాలరీ యాక్సెస్ తీసుకుంటాయని, అందువల్ల గ్యాలరీల్లో ఆధార్, పాన్ కార్డు ఫొటోలు ఉంచుకోవడం సురక్షితం కాదని తెలిపారు. అన్నింటికీ ఒకే పాస్‌వర్డ్ పెట్టుకోకూడదని, పాస్‌వర్డ్‌లు బలంగా ఉండాలని, పాస్‌వర్డ్‌లను ఎప్పటికప్పుడు మార్చుకోవాలని సూచించారు. అలాగే, మల్టీ ఫ్యాక్టర్ అథెంటికేషన్‌ను ఆన్ చేసుకోవాలని తెలిపారు. సైబర్ సెక్యూరిటీపై, సైబర్ నేరాలు ఎలా జరుగుతున్నాయి అనే అంశాలపై ప్రతి ఇంట్లో చర్చలు జరగాలని సూచించారు. కాగా, ఆన్‌లైన్‌లో ఎలా నడుచుకోవాలనే డిజిటల్ హైజీన్‌ను పిల్లలకు నేర్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనని రక్షిత్ టాండన్ స్పష్టం చేశారు. ఇక, ఈ కార్యక్రమంలో పాల్గొన్న సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖాగోయల్ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు వినియోగించే ఫోన్ నెంబర్లకు ఇన్‌కమింగ్ సేవలు ఉండవని, కొత్త నెంబర్ల నుంచి వచ్చిన ఫోన్‌లను తీయకపోవడమే ఉత్తమం అని సూచించారు.

అప్పుడు హామీల జాతర.. ఇప్పుడు చెప్పుల జాతర!

- ఎన్నికల ముందు చెప్పి మరీ మోసం చేసిన రేవంత్
- కాళేశ్వరంతో నీటి ఇబ్బందుల్లేకుండా చేసిన కేసీఆర్: కేటీఆర్

గజ్వేల్/మర్కుక్, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల ముందు హామీల జాతర చేశారని.. ఎన్నికలయ్యాక చెప్పుల జాతర మొదలైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. 21 నెలల కాంగ్రెస్ ప్రభుత్వంలో అంతా అధ్వానంగా మారిందని, గతంలోనే బాగుండేదని అన్ని వర్గాల వారు అంటున్నారని చెప్పారు. ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫాంహౌస్‌లో భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా మణుగూరుకు చెందిన ఐఎన్‌టీయూసీ నాయకుడు ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలో పలువురు నాయకులు టీజీబీకేఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా యూరియా దొరక్క రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఎన్నికల ముందు హామీల జాతర.. ఎన్నికలు అయ్యాక చెప్పుల జాతరగా పాలన ఉందని రేవంత్‌రెడ్డి నిజాయితీగానే చెప్పాడన్నారు. నిజానికి గత ఎన్నికలకు తాము అతి విశ్వాసంతో వెళ్లామని, అందుకే నష్టపోయామని చెప్పారు. కేసీఆర్ అపర భగీరథుడిగా కాళేశ్వరం జలాలను 80 మీటర్ల ఎత్తు నుంచి 618 మీటర్ల ఎత్తుకు పోసి భవిష్యత్తులో తాగు, సాగునీటి ఇబ్బందులు లేకుండా చేశారని, పరిశ్రమలకు నీటిని ఇచ్చారని గుర్తుచేశారు. తెలంగాణలో కరువు వచ్చినా మేడిగడ్డ నుంచి నీళ్లు తీసుకోవచ్చన్న ఉద్దేశంతోనే కాళేశ్వరం కట్టారన్నారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ సీబీఐని మోదీ జేబు సంస్థ అని చెబితే.. రేవంత్ రెడ్డి కాళేశ్వరం కేసు విచారణను అదే సంస్థకు ఇచ్చాడని కేటీఆర్ ఎద్దేవా చేశారు. కేసీఆర్‌పై జరుగుతున్న కుట్రలో చంద్రబాబు, మోదీ పాత్ర ఉందని ఆరోపించారు. ఖమ్మం జిల్లాలో ప్రతిసారి కేవలం ఒక్క సీటే గెలుస్తున్నామని, వచ్చే ఎన్నికల్లో అన్ని సీట్లు గెలిచేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. మన స్పర్ధలను పక్కనపెట్టి తెలంగాణ ప్రజల కోసం కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేయాలని కోరారు.

ఇందిరమ్మ ఇంటి బిల్లుకు 20వేలు లంచం

- ఏసీబీకి చిక్కిన మంచిర్యాల జిల్లా కర్ణమామిడి పంచాయతీ కార్యదర్శి
- ట్రేడ్ లైసెన్స్ జారీకి రూ.7వేలు లంచం
- రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడిన నిజామాబాద్ కార్పొరేషన్ ఆర్ఐ

పంచాయతీ కార్యదర్శి వెంకటస్వామి

నిజామాబాద్ కార్పొరేషన్ ఆర్ఐ శ్రీనివాసచారి

హాజీపూర్, నిజామాబాద్, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇంటి బిల్లుకు సంబంధించిన పనికి రూ.20 వేలు లంచం తీసుకున్న ఓ పంచాయతీ కార్యదర్శి, ట్రేడ్ లైసెన్స్ జారీకి రూ.7వేలు తీసుకున్న ఓ ఆర్ఐ ఏసీబీకి బుధవారం పట్టుబడ్డారు. ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి ఏసీబీ డీఎస్పీ విజయ్‌కుమార్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు పునాది వరకు నిర్మాణం చేపట్టిన తర్వాత పంచాయతీ కార్యదర్శి ఫొటో తీసి ఉన్నతాధికారులకు పంపిస్తే మొదటి దఫా బిల్లు మంజూరు అవుతుంది. ఫొటో తీసి పైఅధికారులకు పంపించేందుకు మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలంలోని కర్ణమామిడిలో డొల్క నాగమణి అనే లబ్ధిదారు వద్ద కర్ణమామిడి పంచాయతీ కార్యదర్శి వెంకటస్వామి రూ.30 వేలు లంచం డిమాండ్ చేశారు. నాగమణి బతిమలాడగా రూ.20వేలకు అంగీకరించాడు. అయితే నాగమణి ఏసీబీని ఆశ్రయించారు. ఈ క్రమంలో ఆమె నివాసానికి వచ్చి వెంకటస్వామి రూ.20 వేలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. వేర్వేరు పనుల కోసం వెంకటస్వామి తమ వద్ద లంచాలు తీసుకున్నాడని 30 మంది ఏసీబీ అధికారుల వద్ద వాపోయారు. ఆధారాలతో వస్తే చర్యలు తీసుకుంటామని అధికారులు చెప్పారు.

నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ రెవెన్యూ విభాగంలో పని చేస్తున్న సీనియర్ అసిస్టెంట్, ఇన్‌చార్జి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్(ఆర్ఐ) శ్రీనివాసచారి ట్రేడ్ లైసెన్స్ జారీకి రూ.7000 లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డారు. నిజామాబాద్‌కు చెందిన ఆర్మీ మాజీ జవాన్ ఒకరు ట్రేడ్ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకోగా.. లైసెన్స్ మంజూరుకు శ్రీనివాసచారి రూ.10వేలు డిమాండ్ చేశారు. దీంతో ఆ మాజీ జవాను ఏసీబీని ఆశ్రయించాడు. ఈ క్రమంలో అతడి నుంచి శ్రీనివాసచారి రూ.7వేలు లంచం తీసుకుంటుంగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

- వెంట వచ్చిన ముగ్గురు పిల్లల అదృశ్యం

వెంకటేశ్వర్లు (ఫైల్), అదృశ్యమైన చిన్నారులు

వెల్దండ, సెప్టెంబరు 3 (ఆంధ్రజ్యోతి): కుటుంబ కలహాల నేపథ్యంలో ముగ్గురు పిల్లలతో కలిసి ఇంటి నుంచి బయలుదేరిన తండ్రి.. పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన శ్రీశైలం-హైదరాబాద్ రహదారిపై జరిగింది. అతని వెంట వచ్చిన పిల్లల ఆచూకీ మిస్టరీగా మారింది. ఏపీలోని ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం బోయలపల్లి గ్రామానికి చెందిన గుత్త వెంకటేశ్వర్లు(35), దీపిక భార్యాభర్తలు. వీరికి కూతుళ్లు మోక్షిత(8), వర్షిణి(6)లతో పాటు కుమారుడు శివధర్మ(4) ఉన్నారు. భార్యాభర్తల కలహాలతో ఆగస్టు 30న వెంకటేశ్వర్లు తన పిల్లల్ని తీసుకుని ఎవరికీ చెప్పకుండా బయలుదేరాడు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. వెంకటేశ్వర్లు శ్రీశైలం మీదుగా అచ్చంపేటలోని హాజీపూర్ వద్దకు చేరుకున్నాడని సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా గుర్తించారు. అనంతరం కోనేటిపురం వద్ద ఉన్న టోల్‌గేట్ వద్ద సీసీ కెమెరా పరిశీలించగా వాహనంపై తండ్రితో పాటు ఒక్క కూతురు మాత్రమే ఉన్నట్లు పోలీసులు గమనించారు. బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండలం పెద్దాపూర్ సమీపంలో వెంకటేశ్వర్లు మృతదేహాన్ని గుర్తించారు. వెంట వచ్చిన ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుని జాడ తెలియలేదు.

తెలంగాణ ప్రభుత్వం
ప్రజా ఆరోగ్యం & పురపాలక ఇంజినీరింగ్ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
(టెండరు కోరుతూ ప్రకటన)

'e'Proc. Notice No.10/SE/PH/WGL/WSIS/RGDM/UIDF/NIT/2025-26/632 తేది: 03.09.2025
UIDF నిధుల క్రింద రామగుండం నగర పాలక సంస్థలో నీటి సరఫరా అభివృద్ధి పథకం (పునః పిలుపు)- **రూ. 88.90 కోట్లు.** బిడ్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది: **04.09.2025** మరియు ముగింపు తేది: **12.09.2025న సా.4.00** గం.లకు. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ అనగా **www.tender.telangana.gov.in** లో చూడవచ్చును మరియు ఏవేని తదుపరి స్పష్టీకరణల కొరకు సూపరింటెండింగ్ ఇంజినీర్ కార్యాలయం, పి. హెచ్.సర్కిల్, వరంగల్ వారిని సంప్రదించగలరు.
DIPR RO No.7575-PP/CL/ADVT/1/2025-26,Dt.03.09.2025 **సం/- సూపరింటెండింగ్ ఇంజినీర్, పిహెచ్ సర్కిల్, వరంగల్.**

తెలంగాణ ప్రభుత్వం
డైరెక్టర్ కార్యాలయం, ప్రోటోకాల్ శాఖ పబ్లిక్ గార్డెన్స్, నాంపల్లి, హైదరాబాద్
టెండరు ప్రకటన

C.No.0509/B2/DOP/2025 తేది: ...09–2025
ఆర్థిక సంవత్సరం 2025–26 కొరకు ప్రోటోకాల్ శాఖకు సూచించబడిన ఐటమ్‌ల సరఫరా కొరకు అర్హత కలిగిన కిరాణా మరియు ఆయిల్‌మ్యాన్ స్టోర్స్ నుండి సీల్డ్ టెండర్లు కోరబడుతున్నవి.

క్ర.సం.	వివరణ	తేది
01.	రూ. 1000/– చెల్లింపుపై టెండరు డాక్యుమెంట్ జారీ:	10.09.2025 న మ.2.00 గం.నుండి & 11.09.2025
02.	బిడ్డింగ్ దాఖలుకు ఆఖరి తేది:	16.09.2025న సా.5.00 గం.వరకు.
03.	బిడ్ తెరచు తేది:	18.09.2025న మ.3.00 గం.కు.

సం/– డైరెక్టర్, ప్రోటోకాల్ శాఖ
DIPR R.O.No.7561-PP/CL/ADVT/1/2025-26, Dt.03.09.2025

తెలంగాణ రవాణా శాఖ
సంక్షిప్త టెండరు ప్రకటన

దిగువ తెలిపిన స్పెసిఫికేషన్ల ప్రకారం పాంప్లెట్ల ముద్రణ కొరకు సీల్డ్ కొటేషన్లు కోరబడుచున్నవి:
పేపర్: 90 GSM ఆర్ట్ పేపర్
ముద్రణ: మల్టీకలర్, ఇరువైపులా
సైజు: 8.5 అంగుళాలు x 8.5 అంగుళాలు (A5)
పరిమాణం: 10,00,000 (పది లక్షలు)

సీల్డ్ కొటేషన్లను జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ (ఐటి), 3వ అంతస్తు, ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ కార్యాలయం, డా.బి.ఆర్.అంబేద్కర్ ట్రాన్స్‌పోర్ట్ భవన్, ఖైరతాబాద్, హైదరాబాద్ వారికి స్వయంగా దాఖలు చేయవలెను. శాంపిల్ పాంప్లెట్లను పైన తెలిపిన కార్యాలయం నుండి పొందవచ్చును. తదుపరి వివరాలకు సంప్రదించండి:040–23301939. సీల్డ్ కొటేషన్ల దాఖలుకు చివరి తేది: 11.09.2025. ఎలాంటి కారణం తెలియజేయకుండానే కొటేషన్లను అంగీకరించడానికి లేదా తిరస్కరించడానికి దిగువ సంతకందారు హక్కు కలిగి ఉన్నారు, **సం/- ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్, రవాణా శాఖ, తెలంగాణ**
DIPR RO No.7574-PP/CL/ADVT/1/2025-26, తేది:03.09.2025

ANDHRA PRADESH STATE CIVIL SUPPLIES CORPORATION LIMITED
(A State Government Undertaking)
Head Office: 10-152/1, Ashok Nagar, Bandar Road, Kanuru,Vijayawada-520007

TENDER NOTICE (4th call)
Lr.No. Proc./ M2/ KMS-24-25 Dated: 03-09-2025
APPOINTMENT OF DISTRICT WISE CUSTOM MILLED RICE (CMR) TRANSPORT CONTRACTORS FOR TRANSPORTATION OF CMR FROM RICE MILLS TO BUFFER GODOWNS OF APSCSCL/FCI WITHIN AND OUTSIDE THE DISTRICTS FOR KMS 2024-25 & 2025-26 THROUGH NCDEX E MARKETS LIMITED (NeML) AUCTION PLATFORM IN ANDHRA PRADESH.
Those who are interested to participate in tender should be registered with NCDEX e-Markets Ltd. on their website **www.neml.in** and can contact the Customer Service Group on phone numbers **(+91- 22) – 48810500/ 9962059599/ 9032429420 or email:askus@neml.in.** Last date for online registration and completion of formalities for submitting the online tenders shall be up to **16.09.2025 by 5.00 PM IST.** For complete details and to download tender documents at free of cost visit **www.apscscl.in** and **www.neml.in.**
Sd/- VC & Managing Director

IFCI LIMITED
आई एफ सी आई लिमिटेड
(A Government of india Undertaking)
(भारत सरकार का उपक्रम)

నమోదిత కార్యాలయం:
IFCI టవర్, 61 నెహ్రూ ప్లేస్,
న్యూఢిల్లీ–110019
ఫోన్: 011–41732000
ఫ్యాక్స్: 011–26230201
వెబ్‌సైట్: www.ifciltd.com
CIN: L74899DL1993GOI053677

టెండరు నం: IFCI/HO/CML&R/05/2025–26 తేది:04.09.2025
స్విస్ చాలెంజ్ మెథడ్ క్రింద IFCI Ltd ద్వారా పెట్టుబడి అమ్మకం

IFCI Ltd వారు దిగువ పెట్టుబడి అమ్మకం కొరకు రెగ్యులేటరీ ఫ్రేమ్ వర్క్ క్రింద అర్హులైన పార్టీల నుండి కౌంటర్ బిడ్లు కోరుచున్నారు.

పెట్టుబడి	ముఖ విలువ (రూ. కోట్లలో)	చేతిలో ఉన్న ఆఫర్ ("రిజర్వు ధర") (రూ. కోట్లలో)	అమ్మకపు నిబంధనలు
a. ప్రతి రూ.1000/– కు Raytheon ARC 001 ట్రస్టు యొక్క 1,70,000 (సం.లు) సెక్యూరిటీ రసీదులు (SRs) మరియు	17.00	47.43$	100% నగదు ప్రాతిపదికన
b. ప్రతి రూ. 1000/– కు Raytheon ARC 004 ట్రస్టు యొక్క 67,150 (సం.లు) సెక్యూరిటీ రసీదులు (SRs)	6.715		

" కౌంటర్ బిడ్డర్లు Raytheon ARC 001 ట్రస్టు యొక్క SRs మరియు Raytheon ARC 004 ట్రస్టు యొక్క SRs కోసం కలిపి బిడ్ వేయవలెను.
"స్విస్ ఛాలెంజ్ మెథడ్" క్రింద చేతిలో ఉన్న ప్రస్తుత ఆఫర్‌పై పార్టీలు కౌంటర్ బిడ్లు వేయవలెను. స్విస్ ఛాలెంజ్ ప్రక్రియలో ఉత్పన్నమయ్యే అత్యధిక బిడ్‌ను సరిపోల్చడానికి బేస్–బిడ్డర్‌కు హక్కు ఉంటుంది.
సవివర నియమ నిబంధనలతో RFP వెబ్‌సైట్ (http://www.ifciltd.com) లో Tenders ⟶ Sale of Assets ⟶ NPA క్రింద అప్‌లోడ్ చేయబడినది.
EoI దాఖలుకు ఆఖరి తేది: 11.09.2025న సా.05.00 గం. వరకు. ఇ–బిడ్డింగ్ 26.09.2025న జరుగుతుంది.
RFP కు అన్ని సవరణ/అనుబంధం/మార్పులు/సమయ పొడిగింపులు/స్పష్టీకరణలు మొదలైనవి ఏవైనా ఉన్నచో, వాటిని వెబ్‌సైట్ (http://www.ifciltd.com)లో మాత్రమే హోస్ట్ చేయబడును.
గమనిక: ఎటువంటి కారణం చూపకుండానే అన్ని లేదా ఏదైనా బిడ్(ల)ను పూర్తిగా లేదా పాక్షికంగా తిరస్కరించే హక్కు IFCI కు ఉన్నది.

ప్రదేశం: ముంబై
తేది:04.09.2025
సం/–
అసిస్టెంట్ జనరల్ మేనేజర్, ముంబై RO

IndusInd Bank
ఇండిస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్
రిజిస్టర్డు కార్యాలయం: 2401, జనరల్ తిమ్మయ్య రోడ్డు, కంటోన్‌మెంట్, పుణె - 411 001.
Tel.: +91 20 2634 3201 | **Fax.:** +91 20 2634 3241
వెబ్‌సైట్: www.indusind.com | సిఐఎన్: L65191PN1994PLC076333

బహిరంగ ప్రకటన

ఆర్‌బిఐ మార్గదర్శకాలు తేదీ ఆగస్టు 18, 2021 ప్రకారం, పైన తెలియజేసిన విధంగా రిజిస్టర్డు మరియు కార్పొరేట్ కార్యాలయాలు కలిగివున్న ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల్లోని బ్రాంచిల్లో (గడ్డిఅన్నారం, కార్ఖానా, చిత్తూరు, చౌటుప్పల్ మరియు టోలిచౌకి) ఉన్న ఈ క్రింది సేఫ్ డిపాజిట్ లాకర్‌లు 7 సంవత్సరాలకు పైగా డార్మంట్‌గా ఉన్నాయని ఇందుమూలంగా ఈ బహిరంగ ప్రకటన ఇవ్వడమైనది.

క్ర. సంఖ్య	బ్రాంచ్ పేరు	ఎస్‌ఒఎల్ ఐడి	లాకర్ నం.	లాకర్ హోల్డర్ పేరు	లాకర్ ఎంత కాలంగా డార్మంట్‌గా ఉంది
1	గడ్డిఅన్నారం	0231	LK4	మహమ్మద్ గౌసుద్దీన్	మార్చి-14
2	గడ్డిఅన్నారం	0231	LK4/1	కె ఎస్ కుమార్	జూన్ -16
3	గడ్డిఅన్నారం	0231	LK4A	ఎల్ వర్ధని	మే -19
4	గడ్డిఅన్నారం	0231	LK8/1	ఐ భరత్ కుమార్	జూన్ -13
5	గడ్డిఅన్నారం	0231	LK10A	బొట్టు లక్ష్మణ్	డిసెంబర్ -18
6	గడ్డిఅన్నారం	0231	LK12	బొప్పన వెంకటేశ్వర రావు	మార్చి-14
7	గడ్డిఅన్నారం	0231	LK12/1	దినేష్ కుమార్ పోవకు	సెప్టెంబర్ -13
8	గడ్డిఅన్నారం	0231	LK14/1	వెల్ది రాధాకృష్ణ	ఏప్రిల్ -15
9	గడ్డిఅన్నారం	0231	LK17A	విజయ్ కుమార్ జగిని	జులై -19
10	గడ్డిఅన్నారం	0231	LK18	సభావత్ కల్యాణ్	జనవరి -15
11	గడ్డిఅన్నారం	0231	LK27	దశరాజు రాధిక	ఫిబ్రవరి -13
12	గడ్డిఅన్నారం	0231	LK28A	బద్దం కరుణాకర్ రెడ్డి	ఫిబ్రవరి -16
13	గడ్డిఅన్నారం	0231	LK32A	సూర్య అంజని కుమార్	ఫిబ్రవరి -17
14	గడ్డిఅన్నారం	0231	LK36	సోమనబోయిన విజయ్ కృష్ణ	జూన్ -13
15	గడ్డిఅన్నారం	0231	LK40	వెంకటరమణ వల్లూరి	నవంబర్ -16
16	గడ్డిఅన్నారం	0231	LK42	రవి వాధ్య	మే -13
17	గడ్డిఅన్నారం	0231	LK49	సుధీర్ కుమార్ నగులూరి	ఏప్రిల్ -10
18	గడ్డిఅన్నారం	0231	LK50	రవి కిషన్ కుక్కుదమ్	నవంబర్ -15
19	కార్ఖానా	0290	LK104/S	నీళ్ళ మోయిత్ర	ఫిబ్రవరి -14
20	కార్ఖానా	0290	LK124/M	నిత్య షేర్‌మన్	నవంబర్ -16
21	చిత్తూరు	0071	LK18B	ఎం కేశవన్	డిసెంబర్ -13
22	చిత్తూరు	0071	LK23	అజితా బాయి డి	జూన్ -15
23	చిత్తూరు	0071	LK27	జి ఎస్ ప్రదీప్ కుమార్	సెప్టెంబర్ -09
24	చౌటుప్పల్	0496	LK66	ఎస్‌కె సన	ఏప్రిల్ -14
25	టోలిచౌకి	0356	LK27	శ్రీనివాస్ మంతెన	ఆగస్టు -17
26	టోలిచౌకి	0356	LK37	మొహమ్మద్ అలీముద్దీన్	ఏప్రిల్ -17

లాకర్‌ని ఆపరేట్ చేయకుండా ఉన్న విషయం గురించి పైన పేర్కొన్న వ్యక్తులకు బ్రాంచిలో నమోదైన చిరునామాకు రిజిస్టరు పోస్టు/కొరియర్ ద్వారా ఇండస్‌ఇండ్ బ్యాంక్ రెండు సార్లు నోటీసు పంపింది.

లాకర్ ఒప్పందం యొక్క నియమ నిబంధనల ప్రకారం, లాకర్‌లో ఉన్న వస్తువులను తీసుకునేందుకు, ఈ నోటీసు తేదీ నుంచి 14 రోజుల తరువాత సేఫ్ డిపాజిట్ లాకర్‌లను తెరవాలని ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్ ప్రతిపాదిస్తోంది.

స్థలం: ముంబయి
తేదీ: సెప్టెంబర్ 04, 2025

ఇండిస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్ తరఫున
సంతకంచేసినవారు
అధీకృత సంతకందారు